TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ దినపత్రిక
MANCHITANAM JOURNALIST DAILY
శనివారం,
జూలై 25 2026





# ఎట్టకేలకు బోణీ కొట్టిన శ్రేయస్ అయ్యర్




: భారత క్రికెట్ జట్టు యువ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఎట్టకేలకు ఒక అంతర్జాతీయ మ్యాచ్‌లో నాయకుడిగా తన మొదటి విజయాన్ని రుచి చూశారు. ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలలో పరాజయాలను ఎదుర్కొన్న తర్వాత, జింబాబ్వేతో జరిగిన మొదటి టీ20 మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. కెప్టెన్‌గా తన ఎనిమిదో మ్యాచ్‌లో లభించిన ఈ విజయంపై అయ్యర్ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ 28 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టును గెలుపు తీరాలకు చేర్చడం విశేషం. ఈ విజయంతో పాటు భారత యువ ఆటగాళ్లు మైదానంలో ఆకట్టుకునే ప్రదర్శన చేశారు. స్పీడ్‌స్టర్ మయాంక్ యాదవ్ ఇన్నింగ్స్ వేసిన మొదటి బంతికే వికెట్ పడగొట్టి ప్రత్యర్థి జింబాబ్వేపై తీవ్ర ఒత్తిడి పెంచారు. మరోవైపు యంగ్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ మైండ్ బ్లాకింగ్ బ్యాటింగ్‌తో కేవలం 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించారు. ఈ విస్ఫోటక ఇన్నింగ్స్‌తో అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలోనే అతి పిన్న వయస్సులో హాఫ్ సెంచరీ చేసిన క్రికెటర్‌గా వైభవ్ అరుదైన చారిత్రాత్మక ప్రపంచ రికార్డును తన పేరిట లిఖించుకున్నారు. తొలి విజయం అనంతరం శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ తన సంతోషాన్ని పంచుకున్నారు. "నాయకుడిగా నా మొదటి విజయం సాధించడం వర్ణించలేని ఆనందాన్ని ఇచ్చింది. పిచ్ నుంచి మంచి బౌన్స్ ఉంటుందని ఊహించాను, సరిగ్గా అలాగే జరిగింది. మయాంక్ మొదటి బంతికే వికెట్ తీసి మాకు అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చాడు. వైభవ్ బ్యాటింగ్‌లో ఏమాత్రం భయం లేకుండా ఆడుతూ తన ప్రత్యేకమైన స్టైల్‌తో అలరించాడు. క్రీజులోకి వచ్చిన ప్రతిసారీ అతనిలో కనిపించే ఆత్మవిశ్వాసమే అతని అతిపెద్ద బలం" అని కొనియాడారు. గతంలో ఐర్లాండ్ పర్యటనతో టీమిండియా టీ20 కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ ప్రయాణం ప్రారంభమైంది. ఇప్పటివరకు ఆయన సారథ్యంలో భారత జట్టు మొత్తం 8 టీ20 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 6 మ్యాచ్‌లలో పరాజయం ఎదురవ్వగా, ఒక మ్యాచ్ వర్షం వల్ల రద్దయింది, కాగా ప్రస్తుత జింబాబ్వే మ్యాచ్‌తో మొదటి విజయం ఖాతాలో పడింది. వరుస పరాజయాల తర్వాత లభించిన ఈ విజయం అయ్యర్ నాయకత్వ పటిమపై నమ్మకాన్ని పెంచడంతో పాటు, జట్టులోని యువ క్రికెటర్లకు కొండంత ఆత్మవిశ్వాసాన్ని అందించింది.




# సెప్టెంబర్‌లో పొట్టి క్రికెట్ ధమాకా.

భారత క్రికెట్ అభిమానులకు త్వరలోనే మరో హోరాహోరీ టీ20 సిరీస్ వినోదం అందుబాటులోకి రానుంది. క్రికెట్ వర్గాల కథనాల ప్రకారం.. సెప్టెంబర్ నెలలో భారత క్రికెట్ జట్టు, ఆఫ్ఘనిస్థాన్ మధ్య మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనున్నట్లు సమాచారం. ప్రముఖ స్పోర్ట్స్ వెబ్‌సైట్ ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో నివేదిక ప్రకారం.. ఈ మ్యాచ్‌లను సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో నిర్వహించేలా ముసాయిదా షెడ్యూల్ సిద్ధం చేశారు. అయితే మ్యాచ్‌లు జరిగే వేదికలను ఇంకా అధికారికంగా నిర్ణయించాల్సి ఉంది. ఈ సిరీస్‌కు సంబంధించి బీసీసీఐ లేదా ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ప్రస్తుతం భారత జట్టు బిజీ బిజీ షెడ్యూల్‌తో గడుపుతోంది. ఇటీవల ముగిసిన జింబాబ్వే పర్యటన తర్వాత, శ్రీలంకతో సుదీర్ఘ టెస్టు సిరీస్, ఆపై వెస్టిండీస్‌తో వన్డే, టీ20 సిరీస్‌లలో టీమిండియా తలపడనుంది. ఈ సిరీస్‌లు ముగిసిన వెంటనే, సెప్టెంబర్ చివర్లో, అక్టోబర్ ప్రారంభంలో ఆసియా క్రీడలు ప్రారంభం కానున్నాయి. కాబట్టి శ్రీలంకతో సిరీస్ ముగిసిన వెంటనే, ఆసియా క్రీడల ఆరంభానికి ముందు లభించే చిన్న విరామంలో ఈ భారత్ వర్సెస్ ఆఫ్ఘనిస్థాన్ టీ20 సిరీస్‌ను నిర్వహించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. విశేషమేమిటంటే.. ఈ సిరీస్‌కు అధికారిక ఆతిథ్య హక్కులు ఆఫ్ఘనిస్థాన్ బోర్డువే అయినప్పటికీ మ్యాచ్‌లు మాత్రం భారతదేశంలోనే జరగనున్నాయి. ఆఫ్ఘనిస్థాన్‌లో భద్రతా కారణాల దృష్ట్యా ఆ దేశ జట్టు చాలాకాలంగా భారత్‌ను తమ హోమ్ గ్రౌండ్?గా ఉపయోగించుకుంటోంది. గతంలో లక్నో, డెహ్రాడూన్, గ్రేటర్ నోయిడాలోని స్టేడియంలు ఆఫ్ఘనిస్థాన్‌కు హోమ్ మైదానాలుగా సేవలు అందించాయి. కాబట్టి ఈసారి కూడా భారతీయ మైదానాల్లోనే ఈ మ్యాచ్‌లు జరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.
దీనికి ముందు జూన్ నెలలో ఆఫ్ఘనిస్థాన్ జట్టు భారతదేశంలో పర్యటించింది. ఆ సమయంలో ఒక టెస్టు, మూడు వన్డేల సిరీస్ జరిగింది. టెస్టు మ్యాచ్‌లో టీమిండియా ఇన్నింగ్స్, 300 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం సాధించగా, వన్డే సిరీస్‌ను కూడా 3–0తో క్లీన్ స్వీప్ చేసింది. అయినప్పటికీ, పొట్టి ఫార్మాట్‌లో

## తొలి ఓవర్‌లోనే ఊహించని స్పీడ్.




హరారే వేదికగా శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో టీమిండియా జింబాబ్వేతో మ్యాచ్ ప్రారంభించిన వేళ, అశోక్ శర్మ వైపు అందరి చూపు నిలిచింది. గుజరాత్ టైటాన్స్ తరఫున మెరిసిన ఈ యంగ్ పేసర్, అంతర్జాతీయ స్థాయిలో బంతిని ఎంత వేగంగా వేయగలడో నిరూపించుకున్నాడు. తన తొలి ఓవర్ మొదటి బంతిని 132 కిలోమీటర్ల వేగంతో ప్రారంభించిన అశోక్, ఆ తర్వాతి బంతుల్లో నిలకడగా వేగాన్ని పెంచుకుంటూ పోయాడు. క్రమంగా పెరిగిన రాకెట్ స్పీడ్!
అశోక్ శర్మ వేసిన తొలి ఓవర్ వేగ గణాంకాలు క్రికెట్ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరిచాయి. రెండవ బంతిని 144 కేపీహెచ్ వేగంతో విసిరిన అతడు, వరుసగా 139, 143, 145, చివరి బంతికి ఏకంగా 147 కేపీహెచ్ వేగాన్ని నమోదు చేశాడు. దీంతో తన తొలి అంతర్జాతీయ ఓవర్‌లోనే సగటున 141.67 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసి భారత్ వద్ద ఉన్న ఫాస్టెస్ట్ బౌలర్లలో తాను ఒకడిని అని చాటిచెప్పాడు. లైన్ అండ్ లెంగ్త్‌పై దృష్టి పెట్టాల్సిందే..! అయితే వేగంలో సత్తా చాటినప్పటికీ, తొలి ఓవర్‌లోనే 10 పరుగులు సమర్పించుకోవడంతో లైన్ అండ్ లెంగ్త్ నియంత్రణ విషయంలో అశోక్ శర్మ కాస్త తడబడ్డాడు. జింబాబ్వే బ్యాటర్ బెన్ కర్రన్ ఈ అవకాశాన్ని వాడుకొని రెండు ఫోర్లు బాదాడు. సైయద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 10 ఇన్నింగ్స్‌ల్లో 22 వికెట్లు తీసి సంచలనం సృష్టించిన అశోక్, రాబోయే ఓవర్లలో తన శ్రమను మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది. మరోవైపు, మయాంక్ యాదవ్ సగటున 144.5 కేపీహెచ్ వేగంతో పాటు అద్భుతమైన నియంత్రణను ప్రదర్శిస్తూ వికెట్లతో రాణించాడు. తొలి ఓవర్‌లోనే వేగంతో అదరగొట్టిన అశోక్ శర్మ, రాబోయే మ్యాచ్‌ల్లో లైన్ అండ్ లెంగ్త్‌పై పట్టు సాధిస్తే భారత ఫాస్ట్ బౌలింగ్ విభాగంలో కీలకమైన ఆస్తిగా మారడంలో సందేహం లేదు.

# డిజిటల్ గోల్డ్‌లో పెట్టుబడి పెడుతున్నారా..?



ఇలా చేస్తే లాభాల పంట పండాల్సిందే..
స్టాక్ మార్కెట్లలో అస్థిరత, ప్రపంచంలో యుద్ధాలు, ద్రవ్యోల్బణం తీవ్రతరవుతున్న తరుణంలో బంగారంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎక్కువమంది ఆసక్తి చూపిస్తూ ఉంటారు. బంగారు ఆభరణాలను ఫిజికల్‌గా కొనుగోలు చేయడమే కాకుండా డిజిటల్ రూపంలో పెట్టుబడులు పెట్టేందుకు చాలామంది ఇటీవల కాలంలో ఆసక్తి చూపుతున్నారు. ఇందులో భాగంగా గోల్డ్ ఈటీఎఫ్‌లు, గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్‌లలో పెట్టుబడులు పెడుతూ ఉంటారు. ఈ రెండిటిల్లో ఏది బెటర్..? అనే డౌట్ చాలామందికి ఉంటుంది. దీనికి సమాధానాలు ఇప్పుడు చూద్దాం. గోల్డ్ ఈటీఎఫ్ అంటే ఏంటి? గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఇటీఎఫ్) అనేది ఫిజికల్ బంగారంకు సంబంధించి దేశీయ ధరను ట్రాక్ చేసే ఒక మార్కెట్-లింక్డ్ పెట్టుబడిగా చెప్పవచ్చు. ఇది స్టాక్ ఎక్స్ఛేంజీల లో లిస్ట్ చేయబడి ఉంటుంది. మార్కెట్ పనివేళల్లో షేర్ల వలే దీనిని కొనుగోలు చేయడం లేదా విక్రయించడం లాంటివి చేయవచ్చు. గోల్డ్ ఇటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడానికి పెట్టుబడిదారులకు డీమ్యాట్, ట్రేడింగ్ అకౌంట్ కలిగి ఉండాలి. అధిక స్వచ్ఛత గల ఫిజికల్ బంగారంలో నేరుగా పెట్టుబడి పెడతారు కాబట్టి వాటి రాబడులు బంగారం ధరలను దగ్గరగా ప్రతిబింబిస్తాయి. గోల్డ్ మ్యూచువల్ ఫండ్ అంటే ఏంటి? గోల్డ్ మ్యూచువల్ ఫండ్ అనేది ఒక ఓపెన్ ఎండెడ్ మ్యూచువల్ ఫండ్. ఇది ప్రధానంగా గోల్డ్ ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెడుతుంది. గోల్డ్ ఈటీఎఫ్‌ల వలే కాకుండా.. ఈ ఫండ్లకు డీమ్యాట్ ఖాతా అవసరం లేదు. పెట్టుబడిదారులు ఏదైనా మ్యూచువల్ ఫండ్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి సిప్‌ల ద్వారా లేదా ఒకేసారి పెట్టుబడి పెట్టవచ్చు. మొదటిసారి పెట్టుబడి పెట్టేవారితో పాటు క్రమమైన పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి అనుకూలంగా ఉంటాయి. ఈ రెండిటిల్లో ఏది మంచిది..? గోల్డ్ ఈటీఎఫ్‌లు స్టాక్ ఎక్స్ఛేంజీలలో ట్రేడ్ చేయబడతాయి కాబట్టి.. వాటికి సాధారబంగారంలో నేరుగా పెట్టుబడి పెడతారు ఇంగా తక్కువ వ్యయ నిష్పత్తులు, అధిక లిక్విడిటీ ఉంటాయి. గోల్డ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం సులభం. ఎందుకంటే వీటికి ట్రేడింగ్ ఖాతా అవసరం లేదు. అయితే పెట్టుబడిదారులు ఫండ్ నిర్వహణ వ్యయం, ఈటీఎఫ్ వ్యయం రెండింటినీ భరించాల్సి ఉంటుంది కాబట్టి వీటికి ఖర్చులు కొద్దిగా ఎక్కువగా ఉండవచ్చు. వాఖా పెట్టుబడి కేవలం గోల్డ్ మ్యూచువల్ ఫండ్లలో మాత్రమే అందుబాటులో ఉంటుంది. దీంతో మీ బడ్జెట్, మీ సౌకర్యాన్ని బట్టి ఏది మంచిదనేది నిర్ణయం తీసుకోండి.

# పీపీఎఫ్ ఖాతాను బ్యాంకుకు లేదా పోస్ట్ ఆఫీస్‌కు బదిలీ చేయవచ్చా? నియమాలు ఏంటి?




పీపీఎఫ్ ఖాతాను బదిలీ చేయడానికి, అలాగే దానిని వేరొకరి పేరు మీద చేయవచ్చా లేదా అనే విషయానికి సంబంధించి ప్రత్యేక నియమాలు ఉన్నాయి. మీరు మీ పోస్ట్ ఆఫీస్ ఖాతాను బ్యాంకుకు లేదా బ్యాంకు ఖాతాను పోస్ట్ ఆఫీస్‌కు బదిలీ చేసినప్పుడు జమ చేసిన మొత్తం, వడ్డీ పూర్తిగా సురక్షితంగా ఉంటాయి. ఈ బదిలీ ప్రక్రియ ఎలా పనిచేస్తుందో, దీనికి ఏ పత్రాలు అవసరమో వివరంగా తెలుసుకోవడం ముఖ్యం. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (ప్రాఫీ) భారతదేశంలోని అత్యంత ప్రజాదరణ పొందిన పొదుపు పథకాలలో ఒకటి. ఈ పథకంలో పెట్టుబడిదారులు తమ డబ్బును సురక్షితంగా పెట్టుబడి పెట్టి, దీర్ఘకాలం కోసం ఒక మంచి నిధిని నిర్మించుకోవచ్చు. పెట్టుబడిపై ప్రభుత్వ హామీ, పన్ను మినహాయింపు, సురక్షితమైన రాబడులు వంటి అనేక ప్రయోజనాలు దీనికి ఉన్నాయి. రాబడుల విషయానికి వస్తే, పీపీఎఫ్ పథకం 7.1 శాతం వార్షిక వడ్డీ రేటుతో రాబడులను అందిస్తుంది. ఇప్పుడు చాలా మంది పెట్టుబడిదారుల మనసులో మెదిలే ప్రశ్న ఏమిటంటే పీపీఎఫ్ ఖాతాను ఒక బ్యాంకు నుండి మరొక బ్యాంకుకు లేదా పోస్ట్ ఆఫీస్ నుండి బ్యాంకుకు లేదా బ్యాంకు నుండి పోస్ట్ ఆఫీస్‌కు బదిలీ చేయవచ్చా? అలాగే పీపీఎఫ్ ఖాతాను వేరొకరి పేరు మీదకు బదిలీ చేయవచ్చా? దీని గురించి తెలుసుకుందాం.
పీపీఎఫ్ ఖాతా బదిలీ: పీపీఎఫ్ ఖాతాను ఒక బ్యాంకు నుండి మరొక బ్యాంకుకు, పోస్ట్ ఆఫీస్ నుండి బ్యాంకుకు లేదా బ్యాంకు నుండి పోస్ట్ ఆఫీస్‌కు సులభంగా బదిలీ చేసుకోవచ్చు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఖాతా బదిలీ అయినప్పుడు, దాని మెచ్యూరిటీ కాలం, డిపాజిట్లు, వడ్డీ, పన్ను ప్రయోజనాలపై ఎలాంటి ప్రభావం ఉండదు. మీ పీపీఎఫ్ ఖాతా యథావిధిగా కొనసాగుతుంది. పీపీఎఫ్ ఖాతాను ఎలా బదిలీ చేస్తారు? పీపీఎఫ్ ఖాతా బదిలీ కోసం, పెట్టుబడిదారుడు తన బ్యాంకుకు లేదా పోస్ట్ ఆఫీసుకు దరఖాస్తు చేసుకోవాలి. దీని తర్వాత సంబంధిత సంస్థ అతని ఖాతాకు సంబంధించిన ఖాతా స్టేట్‌మెంట్, నామినేషన్, ఇతర రికార్డుల వంటి అవసరమైన అన్ని పత్రాలను కొత్త బ్యాంకుకు లేదా పోస్ట్ ఆఫీసుకు పంపుతుంది. పత్రాలను స్వీకరించిన తర్వాత కొత్త సంస్థ బదిలీ ప్రక్రియను పూర్తి చేస్తుంది. చాలా సందర్భాలలో కస్టమర్ మళ్లీ ఖీజ పత్రాలను కూడా సమర్పించాల్సి రావచ్చు. పీపీఎఫ్ ఖాతాను వేరొకరి పేరు మీదకు బదిలీ చేయవచ్చా? పీపీఎఫ్ ఖాతా దానిని తెరిచిన వ్యక్తి పేరు మీద మాత్రమే ఉంటుంది. దానిని అమ్మడం, బహుమతిగా ఇవ్వడం లేదా వేరొక వ్యక్తికి బదిలీ చేయడం కుదరదు. ముందుగా మీ కేవైసీ పత్రాలు, మొబైల్ నంబర్, చిరునామా, నామినీ

# సెకన్లలోనే పీఎఫ్ ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు




పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి ఈపీఎఫ్ఓ మరో శుభవార్త అందించింది. రెండు వారాల తర్వాత ఈపీఎఫ్ఓ పోర్టల్ ఇప్పుడిప్పుడే పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తోంది. ప్రధాన డేటాబేస్ ఏకీకరణ, సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ కారణంగా జూన్ 26వ తేదీ నుంచి పలు పీఎఫ్ సేవలు నిలిచిపోగా.. ఇప్పుడిప్పుడే పునరుద్ధరిస్తున్నారు. అయితే సిస్టమ్ అప్‌గ్రేడేషన్‌లో భాగంగా పీఎఫ్ పోర్టల్‌లో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. ఇక నుంచి ఉద్యోగాలు మారినప్పుడు ఒక కంపెనీ నుంచి మరో కంపెనీలోకి పీఎఫ్ అకౌంట్‌ను బదిలీ చేయడం మరింత సులువుకానుంది. ఇందుకోసం ఇప్పుడు రెండు ఆప్షన్లను పీఎఫ్ సంస్థ కల్పిస్తోంది. గతంలో ఒక మార్గం మాత్రమే ఉండగా.. ఇప్పుడు మరో దానిని జోడించింది. ఆ రెండు మార్గాలంటో ఇప్పుడు చూద్దాం. ప్రావిడెంట్ ఫండ్ బ్యాలెన్స్ బదిలీ ప్రక్రియను సులభతరం చేయడం, కాగితపు పనిని తగ్గించడం, ఎటువంటి విధానపరమైన జాప్యం లేకుండా ఉద్యోగులు తమ పదవీ విరమణ పొదుపును ఒకేచోటకు చేర్చుకోవడంలో సహాయం చేసేందుక్కు ఈపీఎఫ్‌వో పీఎఫ్ అకౌంట్ బదిలీ ప్రక్రియను సులభతరం చేసింది. ఇక నుంచి అత్యంత సులువుగా పీఎఫ్ బ్యాలెన్స్‌ను ఒక కంపెనీ నుంచి కొత్త కంపెనీలోకి మార్చుకోవచ్చు. పీఎఫ్ పోర్టల్‌లో ఆన్‌లైన్ సర్వీసెస్ ట్యాబ్‌లోని ట్రాన్స్‌ఫర్ రిక్వెస్ట్ ఆప్షన్ ద్వారా మార్చుకోవచ్చు. ఇక మొబైల్ సర్వీస్ హిస్టరీలోని సర్వీస్ ట్రాన్స్‌ఫర్ క్లెయిమ్ ద్వారా ఛేంజ్ చేసుకోవచ్చు.
-మీ యూఏఎన్ నెంబర్, పాస్ వర్డ్ నమోదు చేసి సైన్ ఇన్‌పై క్లిక్ చేయాలి
-ఆ తర్వాత మొబైల్ నెంటర్‌కు వచ్చే ఓటీపీ ఎంటర్ చేసి సబ్మిట్ చేయాలి
-హమ్ పేజీలో ఆన్‌లైన్ సర్వీసెస్ ట్యాబ్ ఎంచుకోవాలి
-అనంతరం ట్రాన్స్‌ఫర్ రిక్వెస్ట్‌పై క్లిక్ చేయాలి
-అక్కడ గత కంపెనీ మెంబర్ ఐడీ క్లిక్ చేసి గెట్ డీటైల్స్‌పై క్లిక్ చేయాలి
-ఆధార్‌తో అనుసంధానించబడ్డ మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ నమోదు చేయాలి
-అనంతరం ప్రస్తుతం పనిచేస్తున్న కంపెనీ వివరాలు అందుతాయి. ఈ వివరాలు ఒకసారి చెక్ చేసుకోండి
-ఆ తర్వాత సబ్మిట్ చేస్తే సరిపోతుంది

